జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 23 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 3




# కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే సహించం ...

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని

- వనమా కాలనీలో ముఖ్య కార్యకర్తలతో కోనేరు చిన్ని ఆత్మీయ సమావేశం
- ఎస్.జె.కె. అహ్మద్"ను అభినందించిన కోనేరు చిన్ని



**పాల్వంచ, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:** కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే సహించబోమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్య నారాయణ హెచ్చరించారు. ఆదివారం పాల్వంచ పట్టణ పరిధిలోని వనమా కాలనీలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కోనేరు చిన్నిని వనమా కాలనీ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యక్రమాలకు హాజరైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వము అని, బిల్లులు ఆపేస్తామని స్థానిక సిపిఐ నేతలు బెదిరించినట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. సంక్షేమ పథకాలు ఆపేస్తామని సిపిఐ నేతలు బెదిరింపులకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి కాంగ్రెస్ కార్యకర్తలందరూ శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, సీపీఐ నేతల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులైన ఎస్.జె.కె. అహ్మద్ ను కోనేరు చిన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగా రావు, మూడవ డివిజన్ కార్పొరేటర్ హోలీ శ్రీను, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, ముస్లిం మైనారిటీ నాయకులు మస్తాన్ ఖురేషి, ఎండి అక్బర్, స్థానికులు కొత్త సిద్ధారెడ్డి, ఏవి రాఘవులు, బోన లక్ష్మీనారాయణ, చిమ్మినాయుడు, రావూఫ్, రజాక్, షబ్బీర్ ఎస్.డి.అంజద్, జిల్లెపల్లి స్టాలిన్, గద్దర్ భాష, ఖాసిం, వేలాద్రి, శనగ రామచంద్ర, స్థానిక మహిళలు సక్కుబాయి, విజయ, లంక రాణి, వరలక్ష్మి, మదీనా, సుజాత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి):** పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం మండల పరిధి లోని పోతిరెడ్డిపల్లి క్రింది గుంపు వాగుపై సుమారు రూ. 65 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ, నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బ్రిడ్జి పూర్తయితే పరిసర గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే పాయం అడుగులు వేస్తుండటం పినపాక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో ఈ బయ్యారం ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, తోలేం అర్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ అండ్ హెచ్ ఓ

**పాల్వంచ, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి** జిల్లా ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పాల్వంచ పట్టణం లోని పలు ఆసుపత్రులను ఆదివారం తనిఖీ చేశారు, ఈ తనిఖీ లో ప్రభుత్వ నిబంధనలు, చట్టపరమైన ప్రమాణాలు పాటిస్తున్నారా అనే విషయాలను సమగ్రంగా పరిశీలించారు, తనిఖీ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యాలను కింది వివరాలు రిసెప్షన్ వద్ద ఆసుపత్రి ముందు భాగంలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు, ఆస్పత్రిలో అందించే సేవల

మిగతా 2 లో...




## అమ్మ ఋణం ఎన్ని జన్మలైనా తీర్చలేనిది

**పాల్వంచ, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు సతీమణి ఎం ఉమాదేవి పాల్వంచ పట్టణం 9వ డివిజన్ పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఆదివాసి పేద మహిళలకు కూతుర్లతో కాళ్లు కడిగి సన్మానం చేయించారు, అనంతరం మహిళలకు వస్త్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో అమ్మ పాత్ర అన్నిటికంటే ముఖ్యమైనదని, కుటుంబాన్ని నడపడంలో అన్ని విధాలుగా కృషి చేస్తూ బిడ్డల భవిష్యత్తుకై సర్వం త్యాగం చేస్తున్న మాతృమూర్తులు అమ్మానాన్నలని. వారి త్యాగం వల్లనే పిల్లలు గొప్పవాళ్లుగా ఎదగగలుగుతారని అందుకే ఇంటా, బయట అన్నింట గెలిపించగల అమ్మ గొప్పదనాన్ని సాటేందుకు కూతుర్ల చేత తల్లులకు సన్మానం జరిపి తల్లుల నుండి పిల్లలకు దీవెనలు అందించేందుకు మా యొక్క కృషి ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సుహానా, అయాన్స్, ప్రసన్న కుమారి సిపిఐ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, పద్మ, గ్రామస్తులు సుధా రాణి, సుజాత, సుమలత, సుధా, చిట్టెమ్మ, భద్రమ్మ, సావిత్రి, రోజా, లలిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ అండ్ హెచ్ ఓ

(మొదటి పేజీ తరువాయి...)

తాజా ధరల జాబితా, అందుబాటులో ఉన్న వైద్య సేవ వివరాలు, విధుల్లో ఉన్న వైద్యుల పేర్లు, అర్హతల రిజిస్ట్రేషన్ వివరాలు, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, అనుమతి పత్రం, కాలుష్య నియంత్రణ బోర్డు అనుమతి పత్రం అగ్ని మాపక పరికరాల ఫైర్ సేఫ్టీ చెల్లుబాటు సర్టిఫికెట్, ఈ తనిఖీలలో రెండు ఆసుపత్రిలో పై వివరాలు పూర్తిగా ప్రదర్శించలేదని గుర్తించారు ఈ లోపల పై సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి నిర్దిష్ట గడువులోగా వివరణ సమర్పించి సరిదిద్దాలని సూచించారు, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భాను చందర్



**టేకులపల్లి, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో జరిగే పరీక్ష కేంద్రాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించాలని పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ప్రభుత్వాన్ని కోరారు. టేకులపల్లి కేంద్రలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పరీక్ష ప్రారంభానికి ఒకటి,రెండు నిమిషాల సడలింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రవాణా సమస్యలు, ట్రాఫిక్ జామ్‌లు,బస్సుల ఆలస్యం వంటి కారణాలతో ఆలస్యంగా చేరుకునే విద్యార్థులకు అన్యాయం జరగకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు.అదే విధంగా విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ప్రైవేటు,కార్పోరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విధులకు వచ్చే ప్రతి ఇన్విజిలేటర్ అధ్యాపకుల విద్యార్హత పత్రాలు,సర్వీస్ రిజిస్టర్లను బోర్డు అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.అర్హత లేని వారిని వెంటనే విధుల నుంచి తొలగించి, నిష్పాక్షికంగా పరీక్షలు నిర్వహిం చాలని స్పష్టం చేశారు.చీఫ్ డిపార్ట్మెంట్ అధికారులను కూడా నిబంధనలు ప్రకారం నియమించాలని పేర్కొన్నారు. ర్యాంకుల ఒత్తిడిని తగ్గిస్తూ, సృజనాత్మక విద్యను ప్రోత్సహించే విధానాన్ని అమలు చేయాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యశాఖ అధికారులను పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ కోరారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి జాతర



**చర్ల, ఫిబ్రవరి 22: (ప్రజాజ్యోతి):** చర్ల మండలంలోని కుర్నపల్లి గ్రామంలో శనివారం ముత్యాలమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భగా కుర్నపల్లి గ్రామ పూజారి ఇరప రమేష్ మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి జాతర శనివారం సాయంత్రం మొదలై ఆదివారం మధ్యాహ్నం తో ముగిసింది అని తరతరాలగా కుర్నపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి జాతరను నిర్వహిస్తున్నామని అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా ముత్యాలమ్మ తల్లి జాతరను సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్దలతో నిర్వహించామని ఈ జాతరలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం సీనియరు నాయకులు కారం నరేష్,ఇర్ప నర్సింహారావు, ఇర్ప వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీస్ ఇర్ప బేబీ, ఇర్ప సత్యం, ఇర్ప సుశీల, సొంది రమేష్, శ్యామల, కాంతయ్య, ఇర్ప సుబ్బయ్య, గొంది మహేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

- అంబరాన్ని అంటిన ఆనందాలు





**మణుగూరు, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి :** మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004–2005 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. సుమారు 30 మంది పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు కలిసి 21 ఏళ్ల తర్వాత ఒకేచోట చేరి నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కలయికతో పాఠశాల ఆవరణ పండగ వాతావరణాన్ని తలపించింది. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోవడం, ఆలింగనం చేసుకోవడం, చిన్ననాటి పేర్లతో పిలుచుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థి దశలో చేసిన చిలిపి చేష్టలు, తరగతి గదిలో జరిగిన సంఘటనలు, పాఠశాల రోజులు ఒక్కొక్కటి జ్ఞాపకాలుగా మారా యి. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పటేల్ తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. గురువుల పాదాలకు నమస్కరించి ఆశీస్సులు స్వీకరించారు. గురువులు కూడా తమ శిష్యులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని దీవించారు. ఆ క్షణాలు అక్కడున్నవారిని భావోద్వేగానికి గురిచేశాయి. ప్రస్తుతం ఎవరు ఏ వృత్తిలో ఉన్నారు, కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్నాయి అన్న అంశాలపై పూర్వ విద్యార్థులు పరస్పరం చర్చించుకున్నారు. కొందరు తమ జీవన ప్రయాణాన్ని వివరించగా, మరికొందరు భావోద్వేగానికి గురయ్యారు. 21 ఏళ్ల తర్వాత కలుసుకోవడం అందరిలోనూ అపూర్వ ఆనందాన్ని నింపింది. సాయంత్రం వరకు తోటి విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు కలిసి ఆటపాటలతో గడిపారు. మధుర జ్ఞాపకాలను సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఇక పై ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండాలని నిర్ణయించుకున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఇప్పటికే ఒకరితో ఒకరు అనుసంధానమై ఉన్నప్పటికీ, ప్రత్యక్ష కలయిక ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో తమ బ్యాచ్‌కు చెందిన ఎవరికైనా ఆపద వస్తే అందరూ కలిసి ఆదుకోవాలని తీర్మానించారు. స్నేహ బంధాన్ని మరింత బలపరచాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లాలు, ప్రతాప్, కృష్ణ, నరేందర్, వసీమ్, సునీల్, జంపయ్య, రాము, నరసింహారావు, రాంగోపాల్, భీమ రాజు రవి, శాంతయ్య, సురేష్, రాజేష్, మౌలానా, కుమార్, రాజేష్ కుమారుస్వామి, సాంబ, శిరీష, శ్రావ్య, స్వాతి, మంజుల, కరుణ, ఝాన్సీ, కృష్ణవేణి, పవిత్ర, స్వరూప, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వికేటీ సీజన్ -2 క్రికెట్ టోర్నమెంట్ విజేత - అశోక్ 11



**టేకులపల్లి, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:** మండలంలోని వెంకట్యా తండా యూత్ ఆధ్వర్యంలో వికేటీ సీజన్ –2 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా అశోక్ 11 వర్సెస్ సంపత్ నగర్ టీం లు ఫైనల్ లో తలపడగ... అశోక్ 11 టీమ్ ఘన విజయం సాధించింది. ఈ టోర్నమెంట్ పాల్గొన్న ముఖ్య అతిధులు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని వారు అన్నారు.గ్రామలలో క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యతతో పాటు నైపుణ్యతను కలిగిస్తాయని వారు అన్నారు. అనంతరం ప్రథమ, ద్వితియ, బహు మతులు ఇవ్వడం జరిగింది. ప్రథమ బహుమతి 20000 అశోక్ 11, ద్వితీయ బహుమతి 15000 సంపత్ నగర్ గెలుపుపొందిన టీమ్స్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వెంకట్య తండా యూత్, గ్రామ పెద్దలు,తదితరులుపాల్గొన్నారు.


## మానవత్వం చాటుకున్న పూర్వ స్నేహితులు



**పినపాక, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** పినపాక మండలం పోతూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పున్నం నాగమణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న 2006–07 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. తమ స్నేహితురాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె చికిత్స కోసం తమవంతుగా రూ.30,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన పూర్వ స్నేహితుల దాతృత్వానికి నాగమణి కృతజ్ఞతలు తెలిపారు. సంక్షోభ సమయంలో స్నేహబంధం నిలబెట్టిన ఈ యువకుల చర్య పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు..

## గ్రంథాలయం ఇప్పడైనా బాగుంటుందా?

- విద్యార్థులకు గ్రంథాలయం కిలకం
- 21 వ డివిజన్ లో ఉంది.గ్రంథాలయ బోర్డు కూడా లేదు
- గ్రంథాలయ చైర్మన్ తో సంప్రదిస్తాను. చింతలపూడి శ్రావణి



**సుజాతనగర్ మండలం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22 :** మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రంధాలయం లో ఎటువంటి పనులు చేయడం లేదు. గ్రంథాలయం ఇక్కడ ఉందని చాలామంది మర్చిపోయారు. కనీసం గ్రంధాలయ బోర్డు కూడా లేదు. మండలంలో విద్యార్థులు కొత్తగూడెం వెళ్లి మరీ గ్రంథాలయంలో చదువుకుంటున్నారు. కొత్తగూడెం గ్రంధాలయం లో అన్ని బుక్కులతో పాటు మౌలిక సదుపాయాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఇప్పుడు సుజాత నగర్ గ్రంధాలయానికి వస్తాయా, సుజాత నగర్ గ్రంథాలయాల లో బుక్కులు,పేపర్లు, డోర్లు చెదిలపట్టి అద్వాన స్థితిగా ఉన్నాయి ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 21 డివిజన్లో గ్రంధాలయంలో ఎటువంటి మార్పులు జరుగుతాయా అని వేచి చూడాల్సిందే.21వ డివిజన్లో చింతలపూడి శ్రావణి కి ఈ గ్రంథాలయం గురించి కొంతమంది విశ్లేషకులు చెప్పడం జరిగింది. చింతలపూడి శ్రావణి స్పందించి తొందర్లోనే గ్రంథాలయ మరమత్తులు ఏర్పాటు చేస్తామని గ్రంథాలయం చైర్మన్ వీరబాబుతో మాట్లాడామని అందరికీ అవసరం అయ్యే విధంగా గ్రంథాలయము పున ప్రారంభిస్తామని, ఇటువంటి గ్రంధాలయం మన సుజాతనగర్ మండలంలో ఉన్నందుకు అది నా డివిజన్లో ఉన్నందుకు సంతోష పడుతున్నాను. ఈ గ్రంథాలయములో ఎటువంటి బుక్కులు కావాలన్నా దొరికే విధంగా గ్రంధాలైన చైర్మన్ తో మాట్లాడి ప్రతి ఒక్కరు ఈ గ్రంథాలయాన్ని ఉదయం పూట ఉపయోగించుకోవాలని ఎటువంటి ఇబ్బందున్న మాకు గాని, గ్రంథాలయం అధికారులకు గాని తెలియజేయాలని చెప్పారు. కనుక మున్సిపల్ కార్పొరేషన్ సుజాత నగర్ మండలంలో ఉన్న ఈ గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని మంచిగా చదువుకొని,అభివృద్ధి చెంది మన సుజాత నగర్ మండలానికి మంచి పేరు తేవాలని చింతలపూడి శ్రావణి తెలియజేశారు.

# ఆసిస్టంట్ ఇంజనీర్(సివిల్) ఈ2-గ్రేడ్ పోస్ట్ ల భర్తీకి రాతపరీక్ష...





**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 22 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఆసిస్టంట్ ఇంజనీర్(సివిల్) ఈ2–గ్రేడ్ పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ఆసిస్టంట్ ఇంజనీర్(సివిల్) ఈ2–గ్రేడ్ '4' ఖాళీకు గాను అర్హులయిన '126' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '113' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ & సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్ & సెక్యూరిటీ శ్రీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి శ్రీ ఏ.జే.ఎం మురళీధర రావు మరియు హెచ్ఓడి(విజిలెన్స్) శ్రీ పి.రాజీవ్ కుమార్ గార్లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖ ద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్ & సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి ఏ.జే.ఎం మురళీధర రావు మరియు హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, డివై.మేనేజర్ (ఐటి) ఎన్.చంద్ర శేఖర్, విజిలెన్స్ ఆఫీసర్లు కె. జగదీష్ కుమార్, కే.రామకృష్ణ, సీనియర్ పిఓ పి.కాంతారావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, విజిలెన్స్ & సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**పాల్వంచ ,ఫిబ్రవరి 22 ,ప్రజా జ్యోతి** పాల్వంచ మండల పరిధిలోని కెపి జ గ న్నాధ పుర ం గ్రామంలో కొలువుతీరిన పెద్దమ్మ తల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు, ఆదివారం సెలవు రోజు కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, కొంతమంది భక్తులు ఆలయ ప్రాంగణంలో అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం ,చీరలు, కనుమలు సమర్పించి అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు, మరి కొంతమంది భక్తులు అమ్మవారికి పొంగలి సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు, అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడుతూ కనిపించింది, ఆలయానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఆలయ ఈవో రజనీకుమారి, ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలను పర్యవేక్షించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెవుగాని పాపారావు, ధర్మరాజులు నాగేశ్వర రావు, పెండ్లి రామిరెడ్డి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో ఘనంగా "వరల్డ్ థింకింగ్ డే"

- - జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్










**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 22 – ప్రజాజ్యోతి:** భావి భారత పౌరులను తీర్చిదిద్దే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి సింగరేణి సంపూర్ణ సహకారం అందిస్తుందని జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్నారు. స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ లో ఆదివారం నాడు "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్వ సమ్మత ప్రార్ధన నిర్వహించి బేడెన్ పవల్ విగ్రహానికి అతిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 22 వ తారీఖున "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమాన్ని సింగరేణి సంస్థ వ్యాప్తముగా అన్ని ఏరియా లలో ఘనముగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు స్కౌట్స్ విధ్యార్థులకు దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, విపత్తుల సమయంలో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని, అందుకే యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. కులమతాలకు అతీతంగా సహజీవనాన్ని అలవరిచేదే స్కౌట్స్ అండ్ గైడ్స్ అని మనకు వచ్చే మంచి ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే మానవజన్మకు సార్థకత లభిస్తుందని, ఈ ప్రపంచ ఆలోచనా దినోత్సవం రోజున స్కౌట్స్–గైడ్స్ ఈ దిశగా ప్రతిన బూనాలని అన్నారు. అదే విధముగా సమాజహిత కార్యక్రమాల నిర్వహణలో భాగంగా సింగరేణి రోవర్లు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారని అన్నారు. అనంతరం "ప్రపంచ శాంతి" ని కాంక్షిస్తూ చిల్డ్రన్స్ పార్క్ నుండి రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన ర్యాలీ ని జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ & సెక్యూరిటీ & సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ గారు జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన "అడ్వెంచర్ యాక్టివిటీస్" (సాహసోపేత కృత్యాలు), మంకీ క్రోల్, ఫీడింగ్ బాల్స్, రోప్ క్లైమ్బింగ్స్, టైర్ జంపింగ్ లలో స్కౌట్స్, గైడ్స్, కబ్స్, బుల్ బుల్స్ , రోవర్స్–రేంజర్స్, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, సీనియర్ పిఓ & సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, యూనిట్ లీడర్లు , సింగరేణి ఎయిడెడ్ పాఠశాల, శారదా విద్యాలయం, సెంట్ జేవియర్ పాఠశాల, సింగరేణి మహిళా జూనియర్ & డిగ్రీ కళాశాలలకు చెందిన దాదాపు 145 మంది స్కౌట్స్ స్టూడెంట్స్ , వారి స్కౌట్ మాస్టర్స్, రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్సు విద్యార్థులు పాల్గొన్నారు.